క్లుప్తంగా

సీఎం సభకు చకాచకా ఏర్పాట్లు



ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, నాయకులు

టెక్కలి: టెక్కలిలో ఈ నెల 24న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగింపు సభకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పర్యవేక్షణలో అక్కవరం సమీపంలో సభా ప్రాంగణం ఏర్పాట్లు జోరుగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులంతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

నందిగాం: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుటకు అందరూ సహకరించాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరూర్ కమార్ అన్నారు. సుభద్రాపురంలో ఆయన పోలీసులతో కలిసి సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అందుతగ్గ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించి అల్లర్లు, గొడవలకు ప్రేరేపించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి, టెక్కలి రూరల్ సీఐ సూర్యచంద్రమౌళి, నందిగాం ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ, ఎంపీడీఓ శివప్రసాద్, ఆర్ఐ కిరణ్, వీఆర్వోలు తారకేశ్వరరావు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

వార్డు వలంటీర్ల రాజీనామా

ఇచ్ఛాపురం: పురపాలకసంఘం పరిధి 18వ వార్డుకి చెందిన పది మంది వార్డు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.రమేష్‌కి వార్డు కౌన్సిలర్ చిడి పోతుజగన్నాయకులు సమక్షంలో రాజీనామా పత్రాలను సోమవారం అందజేశారు.

అచ్చెన్న నామినేషన్లో కానరాని జనసేన, బీజేపీ శ్రేణులు!

కోటబొమ్మాళి: టెక్కలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కె.అచ్చెన్నాయుడు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్త మచ్చుకైనా కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. పూజా కార్యక్రమం, నామినేషన్ వేసేందుకు వెళ్లే సమయంలో ఆ రెండు పార్టీల నాయకులు కానరాలేదు.

ధరిత్రిని కాపాడుకోవాలి



విద్యార్థులు, ఉపాధ్యాయుల మానవహారం

పలాస: జీవరాశి మనుగడకు ఉన్నది భూమి ఒక్కటేనని దాన్ని పరిరక్షించుకోవాలని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు చెప్పారు. పాఠశాలలో సోమవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా జాతీయ హరితదళ్ క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్లోబును చేతిలో పట్టుకొని దాని చుట్టూ మానవహారంగా ఏర్పడి భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

పదిలో మెరిసిన వివేకానంద భారతి విద్యా సుమాలు



జోషి, దివ్యశ్రీలకు స్వీట్లు తినిపిస్తున్న కరస్పాండెంట్ సోమేశ్వరరావు, హెచ్‌ఎం వనజనాభం

వజ్రపుకొత్తూరు: పదో తరతి పరీక్షల ఫలితాల్లో పూండి– గోవిందపురం వివేకానంద, భారతీ విద్యా సంస్థల విద్యార్థులు అధిక మార్కులతో మెరిశారు. ఈ పాఠశాల విద్యార్థులు ఏటా ప్రభంజనం సృష్టిస్తున్నారు. దాదాపు 30 ఏళ్లు వజ్రపుకొత్తూరు మండలంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా వివేకానంద, భారతీ విద్యా సంస్థలు ఉన్నాయి. సోమవారం విడుదలైన ఫలితాల్లో పాఠశాల నుంచి 37 మంది విద్యార్థు పరీక్షలకు హాజరు కాగా అందులో పుచ్చ జోషి 585 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. మరో విద్యార్థి పుచ్చ దివ్యశ్రీ 579 మార్కులు సాధించి ప్రతిభకు కనబరిచారు. వీరిద్దరూ అన్నాచెల్లెళ్లు. తండ్రి కృష్ణారావు తాపీ మేస్త్రీ కాగా, తల్లి వ్యవసాయ కూలీ. ఇకపోతే 37 మందిలో 500 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు 25 మంది ఉండగా, 550 మార్కులు సాధించిన విద్యార్థులు తొమ్మిది మంది ఉన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పేరాడ సోమేశ్వరరావు, హెచ్‌ఎం డి.వనజనాభం తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

జన జాతర



మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు తన ఇంటి వద్ద గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

- అట్టహాసంగా డాక్టర్ సీదిరి అప్పలరాజు నామినేషన్
- కార్యకర్తలు, అభిమానులతో నిండిపోయిన జంటపట్టణాలు

కాశీబుగ్గ: పలాసలో జన జాతర జరిగింది. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అప్పలరాజు ఇంటి వద్ద ఆయనకు గజమాల వేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కాశీబుగ్గ పాతజాతీయ రహదారి మీదుగా పలాసకు చేరుకుంది. జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డులో పలు నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ ప్రయాణించారు. మూడు రోడ్ల కూడలి, వైఎస్సార్ స్క్వేర్, శ్రీనివాసకూడలి, అప్పయ్యదొర కూడలి, ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద వివేకానంద కూడలి, జీడిపిక్క బొమ్మ, ఇందిరమ్మ కూడలి, పలాస ప్రభుత్వ కళాశాల మైదానం మీదుగా పలాస తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. నృత్యాలు, పాటలతో పట్టణమంతా సందడిగా కనిపించింది. అప్పలరాజుతో పాటు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సైతం ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం రెండు సెట్ల నామినేషన్లను ఎన్నికల అధికారి డాక్టరు భరత్ నాయక్‌కు అందజేశారు. ఆయన భార్య సీదిరి శ్రీదేవి సైతం నామినేషన్ వేశారు. అప్పలరాజు సతీమణి శ్రీదేవి, అన్నయ్యలు త్రినాథ్, చిరంజీవి, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్లగిరిబాబు, మందస ఎం.పి.పి డొక్కర దానయ్య, జిల్లా నాయకులు పాలిన శ్రీనివాసరావు, సుజాత పండా, సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు, వజ్రపుత్తూరు ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, ఉంగ సాయికృష్ణ, పైల చిట్టి, ఎం.ఎస్.మూర్తి, అగ్గున సూర్యారావు, మచ్చ ధనరాజు, దువ్వాడ రవి, బోర బుజ్జి తదితరులు ఉన్నారు.

'పలాస గెలుపును కానుకగా ఇద్దాం'

పలాస: ఆర్థిక అసమానతలు లేని సమాజమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస గెలుపును ఆయనకు కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. పలాస తహసీల్దార్ కార్యాలయం వద్ద నామినేషన్ వేశాక విలేకరులతో మాట్లాడారు. నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చిన నియోజకవర్గం ప్రజలు, అభిమానులకు అభివందనాలు తెలిపారు. ఇంతటి అభిమానం తనపై ఉండటం చాలా సంతోషమన్నారు. అలాగే రెండో సారి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. పలాస ప్రజలు తనకు ఒకసారి ఓటు వేయడం వల్లనే ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. ఆ ఒక్క ఓటు వల్లనే అన్ని గ్రామీణ రోడ్లను డబుల్ రోడ్లు చేసుకున్నామన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులు పరుగులు పెడుతున్నాయని చెప్పారు. ఫ్లై ఓవరు రైల్వే బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఉద్దానం ప్రాంత కిడ్నీ రోగుల కోసం సూపరు స్పెషాలిటీ, రీసెర్చ్ ఆస్పత్రి నిర్మించి సేవలు అందిస్తున్నామని చెప్పారు. రూ.700కోట్లతో శుద్ధజలాలను సరఫరా చేస్తున్నామని వివరించారు. మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే మరో సారి మీ చల్లని అభిమానంతో ఓట్లేసి గెలిపించాలని సీదిరి అప్పలరాజు కోరారు.



అధికారులకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న సీదిరి శ్రీదేవి

తరలివచ్చినవారికి ధన్యవాదాలు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేసే కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలు, అభిమానులకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలి

కంచిలి: వచ్చేనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని కొక్కిలిపుట్టుగ, కొన్నాయిపుట్టుగ పంచాయతీ గ్రామాల్లో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి తదితరులు ఎన్నికల ప్రచారాన్ని సోమవారం చేపట్టారు. ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్‌లు సేవతి సాహు, భాగ్యవతి సాహు, ఎంపీటీసీ సభ్యురాలు నీలావతి దొలాయి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దుర్గాసి ధర్మారావు ఉన్నారు.

కవిటి: సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. బిగొనపపుట్టుగ పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, బెందాళం జయప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు ఎస్.బాబూరావు, వై.నీలయ్య, బెందాళం శ్రీరాంప్రసాద్, వజ్జ ప్రసాదరావు, నర్తు అశోక్, స్థానిక ప్రజాప్రతినిధులు బద్రి ప్రకాష్, పిరియా కృష్ణారావు, సనపల శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: కేధారిపురం గ్రామ పంచాయతీలో ఎంపీపీ బోర పుష్ప తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. సంక్షేమ రాజ్యం కావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, సర్పంచ్ నీలాపు పారధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నీలాపు జగదీష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, మద్ది దుర్యోధనరెడ్డి, నీలాపు చంద్రయ్య, మద్ది శైలజారెడ్డిపటాన శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

తల్లికి తోడుగా తనయ ప్రచారం..

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిరియా విజయ తరపున ఆమె కుమార్తె శృతి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. రత్తకన్నలో 18, 19 వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన తల్లిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లీ, ప్రచారకమిటీ జిల్లా అధ్యాక్షుడు తాడి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవిటి: బిగొనపపుట్టుగ ప్రచారం చేస్తున్న పిరియా విజయ తదితరులు



ఇచ్ఛాపురం: రత్తకన్నలో ప్రచారం చేస్తున్న పిరియా శృతి



ఇచ్ఛాపురం రూరల్: కేధారిపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కంచిలి: కొక్కిలిపుట్టుగలో ప్రచారం నాయకులు

పదిలమైన ఫలితాలు

- రాణించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో జిల్లా పరిషత్, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల పిల్లలు కూడా ప్రతిభను కనబర్చారు. అధిక మార్కులు సాధించిన వారిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

సంతబొమ్మాళి మండలంలో 89% ఉత్తీర్ణత



సాధు దేవిని అభినందిస్తున్న సంతబొమ్మాళి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



జవ్వాది జాహ్నవి



షావుకారి శ్వేత

సంతబొమ్మాళి: టెన్త్ ఫలితాల్లో సంతబొమ్మాళి మండలంలో 89 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 709 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 686 మంది ఉత్తీర్ణత సాధించగా 23 మంది ఫెయిల్ అయ్యారు. బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జవ్వాది జాహ్నవి 587 మార్కులతో మండలంలో ప్రథమంగా నిలిచింది. నౌపడ హైస్కూల్‌కి చెందిన షావుకారి శ్వేత 585, సంతబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సాధు దేవి 585, బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చెక్క సంధ్య 583 మార్కులు సాధించారు. మర్రిపాడు, సంతబొమ్మాళి, వడ్డివా డ, వల్లేవలస జెడ్పీ ఉన్నత పాఠశాల, సంతబొమ్మా ళి కేజీబీవీ, మహాత్మజ్యోతిరావు పూలే అశ్రమ పాఠ శాలలో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. మండల టాపర్‌గా నిలిచిన జవ్వాది జాహ్నవి తల్లిదండ్రులు భాగ్యలక్ష్మి, ధర్మారావు ఇద్దరు టైలరింగ్ చేస్తూ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. నౌపడ ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను స్థానిక సర్పంచ్ పిలక బృందాదేవి, పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి అభినందించారు.

వజ్రపుకొత్తూరులో 97.59%



జి.సర్వాంత్



వెంకటసాయిసాగర్



తమ్మినాన మనీష

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు మండలంలో 97.59 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 823 మంది పరీక్ష రాయగా.. 795 మంది పాసయ్యారు. అక్కుపల్లి, బాతుపురం, డోకులపాడు, గరుడబద్ర, మెట్టూరు, వంకులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు అక్కుపల్లి మత్స్యకార గురుకుల పాఠశాలలు శాతశాతం ఉత్తీర్ణత సాధించాయి. వజ్రపుకొత్తూరు పశువైద్యాధికారి మెట్ట పాపారావు కుమారుడు వెంకట సాయి సాగర్ (585), అక్కుపల్లి మత్స్యకార గురుకుల పాఠశాల విద్యార్థి జి.సర్వాంత్ (574), నగరంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల టాపర్‌గా నిలిచిన సీతాపురం గ్రామానికి చెందిన తమ్మినాన మనీష (575) మార్కులు సాధించారు.

వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి అమలపాడు ఉన్నత పాఠశాలకు చెందిన కె.కావ్య, వి.దేవికారాణిలు 577 మార్కులు సాధించారు. అక్కుపల్లి, బాతుపురం, డోకులపాడు, గరుడభద్ర, మెట్టూరు, ఒంకులూరు, ఎంజేపీఏపీబీసీ వసతి గృహం విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓలు డి.దాశరధి, బి.వెంకటరణ తెలిపారు.



కె.కావ్య

ఇచ్ఛాపురం రూరల్‌లో 83.4%



ఎం.కీర్తిని (573 మార్కులు) అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం రూరల్ మండలంలో 1326 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 1106 మంది ఉత్తీర్ణత సాధించగా..220 మంది పరీక్ష తప్పారని ఎంఈవో కురమాన అప్పారావు తెలిపారు. 83.4 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ధర్మపురం, కేజీబీవీ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. ధర్మపురం పాఠశాలకు చెందిన కైలాస్ భడిత్యా (547), డొంకూరు పాఠశాలకు చెందిన బుడ్డ రవి (564), ఈదుపురం కండ్రావార్డుకు చెందిన రేష్మా బెహరా(560), కొళిగాం పాఠశాలకు చెందిన శ్రీయా బెహరా (553), బూర్జపాడు పాఠశాలకు చెందిన దున్న రోజశ్రీ(512), ఈదుపురం పాఠశాలకు చెందిన ఎస్.భాగ్యావతి (552), బిర్లంగి పాఠశాలకు చెందిన జి.సంతోష్ కుమార్ (558), కె.శాసనాం పాఠశాలకు చెందిన మద్దిలి కీర్తి (573), మండపల్లి పాఠశాలకు చెందిన పాతిర్ల కోకిల(549), పద్మ బెహరా(547), లొద్దపుట్టికి చెందిన ఇ.కృష్ణవేణి(491)ఆయా పాఠశాలల నుంచి అధిక మార్కులు దక్కించుకున్నారు.

నందిగాంలో 95 శాతం..



గుమ్మడి సోనియా



బార్నాన జ్యోత్స్న



సూర మోహిత్

నందిగాం: నందిగాం మండల వ్యాప్తంగా 563 మంది పరీక్షకు హాజరవ్వగా..536 మంది పాసయ్యారు. 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో జి.నర్సింహులు తెలిపారు. కవిటిఅగ్రహారం ఉన్నత పాఠశాలకు చెందిన గుమ్మడి సోనియా 576 మార్కులతో మండలంలో అధిక మార్కులుసాధించగా.. పెద్దతామరాపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బార్నాన జ్యోత్స్న 571, తురకులకోట ఉన్నత పాఠశాలకు చెందిన సూర మోహిత్ 570, స్థానిక గురుకులం చెందిన పి.జ్యోత్స్న 544, కేజీబీవీకి చెందిన పి.పింకీ 547, జయపురం ఆశ్రమ పాఠశాలకు చెందిన వాకాడ అఖిల్ 536, సవర లింగుపురం గిరిజన ఆశ్రమపాఠశాలకు చెందిన సవర సంతోష్ 515 మార్కులు సాధించి ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. దిమ్మిడిజోల, కవిటిఅగ్రహారం, రౌతుపురం, నర్సిపురం, కేజీబీవీ మదనాపురం, జయపురం ఆశ్రమపాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.

పలాసలో 89.17%



మేఘన మహరణ

పలాస: పలాస మండలం నుంచి 997 మంది పరీక్ష రాయగా 889 మంది పాసయ్యారు. 89.17 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మేఘన మహరణకు 592, పలాస బాలికల పాఠశాలకు చెందిన వై.స్వాతికి 590, బొడ్డపాడు హైస్కూల్‌కు చెందిన జె.హిందుకు 577, బ్రాహ్మణతర్లా హైస్కూల్‌కు చెందిన ఎల్.వెన్నెలకు 563, చినబాడాం హైస్కూల్‌కు చెందిన ఎం.ప్రణీత్‌రాజుకు 576 మార్కులు లభించాయి. కాశీబుగ్గ హైస్కూల్‌లో 297 మంది పరీక్ష రాయగా ఇందులో 268 మంది ఉత్తీర్ణులయ్యారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎం.హరతాశ్రీకి 588 మార్కులు లభించాయి.

సోంపేటలో 90.75%



శ్రీశావ్య అమృత



ఎస్.దివ్యశ్రీ

సోంపేట: సోంపేట మండల వ్యాప్తంగా 1077 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 977 మంది పాసయ్యారు. 90.75 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో ఎస్.జొరాడు తెలిపారు. 58 మంది 500 మార్కులు దాటి తమ సత్తాచారు. వీరిలో 14 మంది విద్యార్థులకు 570 మార్కులు దాటి వచ్చాయి. స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన శ్రీశావ్య అమృత 591 మార్కులు, ఎస్.దివ్యశ్రీ 590, కొల్ల మహేష్ 586, బి.హిమవతి 583, బి.బాసిని 581 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ, అధ్యాపక సిబ్బంది అభినందించారు. పలాసపురం ఉన్నత పాఠశాలకు చెందిన గార రాఘవర్షిత 578, సోంపేట బాలికోన్నత పాఠశాలకు చెందిన పిల్లి మానస 574, బేసిరామచంద్రాపురం ఉన్నత పాఠశాలకు చెందిన సుకంతి మహాపాత్రో 574, గొనకపాడు ఉన్నత పాఠశాలకు చెందిన నెమలిపురి ఐశ్వర్య 572 మార్కులు సాధిదించారు. పొత్రకొండ, కర్తలిపాలెం పాఠశాలల్లో శతశాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

కవిటిలో 91.41%



కవిటి: సహలపుట్టుగ విద్యార్థిని రేష్మను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది



కవిటి: శతశాతం ఫలితాలు సాధించిన ఏపీ మోడల్‌పాఠశాల విజయోత్సవాల్లో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తదితరులు

కవిటి: మండలంలోని 23 ఉన్నత పాఠశాలల నుంచి 1083 మంది పరీక్షలు రాశారు. వీరిలో 990 మంది (91.41 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 93 మంది ఫెయిలైనట్టు విద్యాశాఖాధికారులు వెల్లడించారు. సహలాలపుట్టుగ జెడ్పీ ఒడియా ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈర రేష్మ 582 మార్కులతో ఒడియా మీడియంలో అధిక మార్కులు తెచ్చుకోగా, పెద్దమెళియాపుట్టుగ బాలిక జనబత్తు 580 మార్కులతో ఒడియా మీడియంలో రెండో స్థానంలో నిలిచింది. పెద్దమెళియాపుట్టుగ, సహలాలపుట్టుగ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణతసాధించాయి. 581 మార్కులతో బొరివంక జెడ్పీ ఉన్నత పాఠశాల బాలిక శిలగాపుసౌమ్యశ్రీ ఇంగ్లిష్ మీడియంలో మండలంలో అధిక మార్కులు సాధించింది. ఇంగ్లిష్ మీడియంలో ఆర్.బెలగాం ఆర్కే మోడల్‌స్కూల్‌కు చెందిన కె.రామకృష్ణ 580 మార్కులు సాధించారు. రాజపురం ఏపీమోడల్‌స్కూల్‌లో 78 మందికి 78 మంది ఉత్తీర్ణతతో శతశాతం ఫలితాల్ని సాధించినట్టు ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. అత్యధికంగా దువ్వు ఈష 576 మార్కులు సాధించింది.

ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో 83.4%



కంచర్ల మహిజ



పవన్ బిసాయి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని 16 పాఠశాలల నుంచి 1326 మంది పరీక్ష రాయగా.. వీరిలో 1106 మంది పాసయ్యారు. 83.4 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్టు ఎంఈవో కె.అప్పారావు తెలిపారు. 586 మార్కులు సాధించిన కంచర్ల మహిజ (మున్సిపల్ బాలికోన్నత పాఠశాల), పవన్ బిసాయి (మున్సిపల్ ఉన్నత పాఠశాల రత్తకన్న) లను ఎంఈవో, ఆయా పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు.

పలాస మున్సిపాలిటీలో 86.51%




వై.స్వాతి




సాహిత్

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ నాలుగు పాఠశాలల నుంచి 682 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 590 మంది పాసై 86.51 ఉత్తీర్ణత నమోదైంది. ఎంజేపీఏపీబీసీడబ్ల్యు స్కూల్ బాలికల పాఠశాలకు చెందిన వై.స్వాతి 590 మార్కులు, చిన్నబడం జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎం.ప్రణీత్‌రాజ్ 576, కాశీబుగ్గ జెడ్పీ హెచ్‌స్కూల్‌కు చెందిన టి.నాగసాయిపూజిత్ 585 మార్కులు సాధించారు.

టెక్కలిలో 93%



ఎస్.స్నేహిత



ఖగేశ్వరి

టెక్కలి రూరల్: మండల వ్యాప్తంగా 702 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 644 మంది పాసైనట్టు (93 శాతం) ఎంఈవోలు డి.తులసీరావు రెడ్డి, డి.చిన్నారావు తెలిపారు. వీరిలో 198 మంది 500 పైబడి మార్కులు సాధించారన్నారు. టెక్కలిలోని మొత్తం పది జెడ్పీ ఉన్నత, రెండు అశ్రమ, ఏపీ ఎంజేపీ పాఠశాలలు ఉన్నాయి. ఎంజేపీపీ పాఠశాలకు చెందిన ఎస్.స్నేహిత 589 మార్కులను పొంది మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నర్సింగపల్లి జెడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన వజ్జల ఖగేశ్వరి 588, సీతాపురం జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థి ఎస్.వి కాంత్ 587 మార్కులు సాధించారు.

ఎంజేపీ ఏపీపాఠశాల, రెండు అశ్రమ పాఠశాలలు, జీడీడబ్ల్యూహెచ్ఎస్ టెక్కలి, రావివలస, లింగాలవలస, తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శతశాత ఫలితాలు నమోదయ్యాయి.

కంచిలిలో 88.9%



శ్రీను పాత్రోను అభినందిస్తున్న ఎంఈవోలు శివరాంప్రసాద్, చిట్టిబాబు, ఉపాధ్యాయులు



మురళి గౌడో అభినందిస్తున్న అధికారులు



గన్ని నిర్మలను అభినందిసూ..



వాసెట్టి శివాని



శ్రీను పాత్రో



మురళి గౌడో



బలరాం పాత్రో



గన్ని నిర్మల



కాయ సంధ్య

కంచిలి: మండలవ్యాప్తంగా పది జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, ఏపీఎస్‌డబ్ల్యూఆర్, ఏపీ మోడల్ స్కూల్ కలిపి 13 ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 687 మంది పరీక్షలు రాయగా.. 611 మంది (88.9 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 142 మంది 500 మార్కులకు పైగా సాధించారు. వీరిలో మొదటి స్థానంలో ముండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ఒడియా మీడియం విద్యార్థి శ్రీనుపాత్రో 589 మార్కులు, ద్వితీయ స్థానంలో జలంత్రకోట జెడ్పీ ఉన్నత పాఠశాల ఒడియా మీడియంకు చెందిన మురళి గౌడో 586 మార్కులు, తృతీయ స్థానంలో డి.జి.పురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన గన్ని నిర్మల 582 మార్కుల సాధించారు. వీరిని ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్ కె.చిట్టిబాబులు వాళ్ల ఇళ్ల వద్దకు పాఠశాల ఉపాధ్యాయులతో వెళ్లి దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు. అలాగే జలంత్రకోటకు చెందిన బలరాం పాత్రో (ఒడియా) 579, మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థిని కాయ సంధ్య 579, బల్లెడ జ్యోష్ణవి 578, జలంత్రకోట పాఠశాలకు చెందిన స్నేహలత పాఢి (ఒడియా) 578, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు కప్పల నందిని 573, పిల్లి దీపక్ 572, కర్రలి ప్రీతి 571, బోర కార్తీక్ రెడ్డి 570, జామి దేవయాని 570, మల్లారు అవినాష్ 566, మఠంసరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంజలి బెహరా 567 మార్కులు సాధించారు. మఠం సరియాపల్లి బీసీ హాస్టల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు కూడా మంచి మార్కులతో సత్తా చాటారు. ఈ హాస్టల్ విద్యార్థి బోర కార్తీక్ 570 మార్కులు సాధించి పలాస రెవెన్యూ డివిజన్ పరిధిలో బీసీ హాస్టల్స్ విద్యార్థుల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు.